www.aksharadarbar.com
మంగళవారం 26, మార్చి 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :49 | సంపుటి :02 | పేజీలు : 06 | వెల : 05

రేవంత్ రెడ్డీ..

ఇక్కడ భయపడే వాళ్లెవరూ లేరు

02

- కిస్మత్ బాగుండి కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి అయ్యారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు

వైద్యారోగ్యశాఖలో ఉద్యోగ నియామకాల్లో అవకతవకలు

- ఒక్కో ఉద్యోగానికి రూ. 2 నుంచి 4 లక్షలు
- లోపభూయిష్టంగా సెలక్షన్ కమిటీ
- అనుభవం లేకున్నా కొలువు కట్టబెట్టారు
- 16 మార్కుల వేయిటేజీ వేసిన వైనం
- స్థానికేతరులకు ఉద్యోగాలు ఇవ్వడంపై సర్వత్రా విమర్శలు

05

అమ్ముకున్నారు

ఎప్పుడెప్పుడూ ఉద్యోగం లభిస్తుందా అని ఆశతో ఎదురుచూస్తున్న వారికి నిరాశే ఎదురైంది. అన్ని అర్హతలు ఉండి కూడా కొలువు సాధించలేకపోవడం మానసికంగా నిరుద్యోగులకు కృంగదీసింది. అనుభవం, అర్హత ఉన్న వారికి కాకుండా సిఫార్సులతో వచ్చిన వారికి ఉద్యోగాలు కట్టబెట్టారు. పైరవీలు చేసిన వ్యక్తులకు మొహమాటం లేకుండా నియామక పత్రాలు ఇవ్వడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. ఒక్కో పోస్టుకు రూ. 2 నుంచి 4 లక్షలు వసూలు చేశారు. ఇందుకోసం జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పనిచేసే ముగ్గురు వ్యక్తుల కనుసన్నల్లో మొత్తం వ్యవహారం నడిచింది. ఈ వ్యక్తులను ప్రసన్నం చేసుకున్న వారికే ఉద్యోగాలు వచ్చాయి. ఈ ఎంపికపై విమర్శలు పెద్ద ఎత్తున రావడంతో ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు తమ నెట్ వర్క్ ద్వారా విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

- అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

ఎక్సైజ్ శాఖలో ఇంటి దొంగలు!

- ఇటీవల గంజాయితో పోలీసులకు చిక్కిన ఓ ఆప్కారి ఉద్యోగి
- స్వాధీనం చేసుకున్న గంజాయి దాడుల్లో పట్టుబడిందిగా వెల్లడి
- తాజాగా తొర్రూరు ఎక్సైజ్ స్టేషన్ నుంచి మద్యం నిల్వలు మాయం?
- ఆరా తీస్తున్న అధికారులు

05

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కూడా గంజాయి అమ్మకాలు రోజురోజుకీ విస్తరిస్తున్నాయి. దీనికి తోడు బెల్టు షాపుల సంఖ్యనూ క్రమేణా పెరుగుతుంది. వీటన్నింటినీ అరికట్టడంలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాల్సిన ఎక్సైజ్ శాఖలోని కొందరు అధికారులు, ఉద్యోగులు ఇంటి దొంగల అవతారం ఎత్తుతుండటం తీవ్ర విమర్శలకు తావిస్తుంది. ఎక్సైజ్ శాఖ దాడుల్లో పట్టుబడిన గంజాయి, మద్యాన్ని వారు మార్కెట్ కు తరలించి అమ్ముకుంటుండటం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. పట్టుబడిన గంజాయిని వరంగల్ నగరంలో అమ్మే ప్రయత్నంలో ఓ ఎక్సైజ్ శాఖ ఉద్యోగి పోలీసుల చేతికి చిక్కిన ఘటన మరువక ముందే ఇదే శాఖలోని మరొకరు తమ స్టేషన్ లోని మద్యం నిలువలను మార్కెట్ కు తరలించిన ఉదంతం వెలుగులోకి రావడం సంచలనం కలిగిస్తుంది. - అక్షర దర్బార్, నిఘా విభాగం

తిహార్ జైలుకు కవిత

- 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్
- కడిగిన ముత్యంలా బయటకొస్తా : కవిత

03